రైతులకు ఉపయోగపడే చట్టానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, పక్కన కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23 : ప్రజలు, రైతులకు ఉపయోగపడే చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌వోఆర్ ముసాయిదా చట్టం-2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకునేందుకు చర్చా వేదిక ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 70 ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న రైతుల భూములకు పట్టాదారు పాస్ పుస్తకం లేదన్నారు. నూతన చట్టం తేవడం ద్వారా రైతుల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. వీఆర్వోల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రామప్ప చెరువు ఆయకట్టులో ఐదు వేల ఎకరాల విస్తీర్ణానికి హక్కులు లేకుండా పోయాయన్నారు. చర్చా కార్యక్రమం ద్వారా సలహాలు, సూచనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. 60 ఏండ్ల నుంచి సాగులో ఉన్న భూములకు కూడా పట్టాదారు పాస్ పుస్తకం రాక బ్యాంకు నుంచి రుణాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కింది స్థాయిలో వీఆర్‌వో తప్పు చేస్తే తహసీల్దార్ చర్యలు తీసుకోవడం, తహసీల్దార్ తప్పు చేస్తే ఆర్డీవో, ఆర్డీవో తప్పు చేస్తే కలెక్టర్ చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టంలో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో సలహాలు సూచనలు అందజేయవచ్చని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్లు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ములుగులో బోనమెత్తిన శివసత్తులు

బోనాలతో నృత్యం చేస్తూ వస్తున్న శివసత్తులు

ములుగురూరల్, ఆగస్టు 23 : ములుగు జిల్లా కేంద్రంలో శివసత్తులు పోచమ్మ బోనాలను ఎత్తారు. వీవర్స్ కాలనీలోని జక్కుల భవాని ఇంటి నుంచి శివసత్తులు డప్పుచప్పుళ్ల నడుమ నెత్తిన బోనాలతో నృత్యాలు చేస్తూ బొడ్రాయి వద్దకు చేరుకొని గ్రామ పొలిమేరలోకి దుష్టశక్తులు రాకుండా పూజలు చేశారు. అక్క డి నుంచి జాతీయ రహదారిపై పూనకాలతో ఊగిపోతూ బోనాలతో పోచమ్మ గుడికి చేరుకొని అమ్మవారికి కుటుంబ సమేతంగా పసుపు, కుంకుమ, చీర, సారెలతో బోనాలను సమర్పించారు. శివసత్తుల బోనాల సందర్భంగా జిల్లా కేంద్రంలో కొత్త శోభ సంతరించుకుంది.

కార్యక్రమంలో శివసత్తులు ఎనగందుల మొగిలి, కక్కు కల్పన, బాబు నర్సయ్య, గోళ్లెన యాకమ్మ, చంద్రగిరి గాయత్రి, స్వాతి, మహి, రియా, రజిత, యాకమ్మ, సరిత, లలితతోపాటు సుమారు 20మంది శివసత్తులు పాల్గొన్నారు.

రూ.1లక్ష 50వేల కలప పట్టివేత

ఏటూరునాగారం, ఆగస్టు 23 : అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని ఓడవాడలో రూ.1లక్ష 50వేల విలువైన టేకు కలపను పట్టుకున్నామని రేంజ్ అధికారి అబ్దుల్ రహమాన్ తెలిపారు. ఉదయం ఐదు ఎడ్లబండ్లలో బూటారం ప్రాంతం నుంచి ఏటూరునాగారానికి టేకు దుంగలను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని వాటిని సీజ్ చేసి టింబర్ డిపోకు తరలించామని అన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

TO-LET
★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ప్రవేశాలకు గడువు పెంపు

వెంకటాపూర్, ఆగస్టు 23 : మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలోని మోడల్ కాలేజీలో ప్రవేశాలకు ఈ నెల 31వరకు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థనల మేరకు మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు సంచాలకులు శృతి ఓజా తెలిపారని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిన హాస్టల్ సీట్లు ఉన్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు.

రోడ్డు వైడింగ్ పనుల పరిశీలన

కాళేశ్వరం, ఆగస్టు 23 : మహాదేవపూర్ మండలకేంద్రం నుంచి కాళేశ్వరం వరకు జాతీయ రహదారి 353 (సీ) రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం డీఎఫ్‌వో వసంత పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లకు మార్కింగ్ చేస్తూ పనులను పరిశీలిస్తూ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

వరద బాధితులకు రూ.50వేల ఆర్థిక సాయం

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 23 : కేరళ వరద బాధితుల సహాయార్థం అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు పీర్ల కృష్ణబాబు శుక్రవారం మంత్రి సీతక్కకు ములుగులో రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కృష్ణ బాబు, సభ్యులను అభినందించారు.

మొక్కల పంపిణీ

గోవిందరావుపేట, ఆగస్టు 23 : మండలంలోని మచ్చాపూర్‌లో ఎంపీడీవో జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇంటికో చెట్టు పంపిణీలో భాగంగా 200 మామిడి మొక్కలను మాజీ సర్పంచ్ రేగూరి రవీందర్‌రెడ్డి తన మనుమరాలి పుట్టిన రోజు సందర్భంగా సమకూర్చ గా వాటిని పంపిణీ చేసినట్లు తెలిపారు.

GNNS - KRISHI VIGYAN KENDRA
JAMMIKUNTA, Dist: KARIMNAGAR (Telangana State)-505122.

Applications are invited to the Vacant Post (1) - **STENOGRAPHER (Grade-III)** under Scheme of Krishi Vigyan Kendra, Jammikunta Dist Karimnagar (NGO) and Position **Co-terminus with the scheme.** For Full details please visit our Website www.kvkkarimnagar.org or sent e- mail to kvkkarimnagar@gmail.com.

Last date of receipt of Applications within 10 days from the date of Advertisement

Sd/- **P. Vijay Gopal Reddy,** General Secretary
GNNS-Krishi Vigyan Kendra, Jammikunta, Dist: Karimnagar (TS)

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- **కలెక్టర్ టీఎస్ దివాకర**
- **సమీకృత కలెక్టరేట్ భవనం, మెడికల్ కాలేజీ పరిశీలన**

మెడికల్ కళాశాల అనుబంధ దవాఖానను పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ములుగురూరల్, ఆగస్టు 23 : సమీకృత కలెక్టరేట్ భవనం, మెడికల్ కాలేజీ అనుబంధ దవాఖాన నిర్మాణ పనుల్లో అధికారులు వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి ప్రేమ్‌నగర్‌లోని మార్కెట్ యార్డులో పూర్తి కావచ్చిన మెడికల్ కాలేజీ అనుబంధ దవాఖాన నిర్మాణ పనులతోపాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10రోజుల్లో మెడికల్ కాలేజీకి సంబంధించిన భవన నిర్మాణ పనులను పూర్తి చేయించి కాలేజీకి అప్పగించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పూర్తి చేయాలని అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ లోపు పూర్తి చేసి అప్పగించాలని సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే రహదారి పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్, డీఈ రాజశేఖర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ డాక్టర్ పీ శబరీష్‌తో కలిసి కలెక్టర్ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు తరుచుగా జరిగే ప్రాంతాల్లో వాటిని నివారించేందుకు పోలీసులు, ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలను గుర్తించేందుకు తనిఖీలు చేయాలన్నారు. తనిఖీల అనంతరం తగిన నివేదిక తయారు చేసి అందించాలన్నారు. నెల రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన చర్యలను ప్రణాళికాబద్ధంగా అమలు చేసి ప్రజల ప్రాణాలను నిలబెట్టాలని అన్నారు. ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ వాహనాల వేగాన్ని తగ్గించేందుకు బారికేడ్లతోపాటు సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు అధికారులు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్ని శాఖల అధికారులు కలిసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని అన్నారు. సమావేశంలో డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, అదనపు కలెక్ట్ శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల ప్రాజెక్టులో ఒక మోటర్ బంద్

కన్నాయిగూడెం, ఆగస్టు 23 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్-3లో మూడు మోటర్ల ద్వారా పంపింగ్ జరుగుతుండగా, శుక్రవారం ఒక మోటర్ బంద్ చేసినట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు. రెండు మోటర్ల ద్వారా రోజుకు 583 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజార్వాయర్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అలాగే తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. ఎగువ నుంచి లక్షా 81 వేల 670 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. బరాజ్ పూర్తిస్థాయి నీటిమట్టం 83 మీటర్లు కాగా, ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 75.50 మీటర్లకు చేరుకుంది.

రైతుల ఆత్మహత్యలపై ఆర్డీవో విచారణ

కాటారం, ఆగస్టు 23 : మండలంలోని కొత్తపల్లి, సుందరాజ్‌పేట, దస్తగిరిపల్లి, కాటారం, ఇబ్రహీంపల్లి, ఆదివారంపేట, పరికిపల్లి గ్రామాల్లో రైతు ఆత్మహత్య సంఘటనలపై ఆర్డీవో మంగీలాల్ శుక్రవారం విచారణ చేపట్టారు. మండల స్థాయి కమిటీ సభ్యులు తహసీల్దార్ నాగరాజు, ఎస్సై అభినవ్, ఆర్ఐ వెంకన్నతో కలిసి ఆయన ఏడుగురు రైతుల ఆత్మహత్యపై పునర్విచారణ చేశారు. కొంతమంది హైకోర్టులో పార్మర్స్ సూసైడ్ డెత్ (రైతు ఆత్మహత్య)లపై ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) వేయడంతో కోర్టు పునర్విచారణ చేయాలని ఆదేశాలిచ్చింది. దీంతో కొన్నేళ్లుగా ఆత్మహత్యలు చేసుకున్న రైతులు చిలుముల సమ్మయ్య, గుండ్లపల్లి సత్యం, నరిగె రాజమౌళి, సిద్ధం మొగిలి, అజ్మీరా నరేశ్, పంగ అంకూస్, జిముడ శారద ఇం డ్లకు వెళ్లి విచారించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టి లైజర్‌షాపును తనిఖీ చేస్తున్న డీఏవో సురేశ్

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

కన్నాయిగూడెం, ఆగస్టు 23 : మండలంలోని ముప్పనపల్లిలో ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురుగు మందులు, దుక్కి మందులు, విత్తనాలకు సంబంధించిన స్టాక్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐలాపూర్ గ్రామంలోని పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అధిక దిగుబడులపై అవగాహన కల్పించారు. డీఏవో వెంట ఏవో మహేశ్, ఏఈవో కల్యాణి ఉన్నారు. శుక్రవారం మండలానికి నూతన ఏవోగా ముంజ మహేశ్ బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు ఏటూరునాగారం ఏవోకు ఇన్‌చార్జి ఇవ్వగా, మహేశ్ మహాదేవ్‌పూర్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చి పూర్తి బాధ్యతలు చేపట్టారు.

ఎరుకల సంఘం కమిటీతో నాయకులు

జిల్లా ఆదివాసీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రాము

కాళేశ్వరం, ఆగస్టు 23 : జిల్లా ఆదివాసీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాశ్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో ఏర్పాటు చేసి సమావేశంలో సుభాష్ మాట్లాడారు. ఆదివాసీ ఎరుకల సంఘం గ్రామ కమిటీలు వేసి ఎరుకలను అభివృద్ధి చేయాలని రాముకు సూచించారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు, జిల్లా యూత్ అధ్యక్షుడు అంగిడి ప్రశాంత్, మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ మండలం ఎరుకల సంఘం అధ్యక్షుడు నగేశ్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు శ్రీరాముల పోషాలు, కోశాధికారి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రవి, నాయకులు కేతిరి బాపురావు, అంగిడి సుధాకర్, రాజమౌళి, భిక్షపతి, దేవరకొండ నాగరాజు, శ్రీరాముల సమ్మన్న, నాగరాజు, అనిల్, సమీర్, సందీప్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ఇంటింటా సర్వే నిర్వహించాలి

మహదేవపూర్ : బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్

కాటారం/మహదేవపూర్, ఆగస్టు 23 : గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఓటు హక్కుపై అవగాహన కల్పించి అర్హులైన వారిని ఓటర్లుగా గుర్తించాలని కాటారం తహసీల్దార్ నాగరాజు, మాస్టర్ ట్రైనర్ నాగరాజు, మహదేవాపూర్‌లో మాస్టర్ ట్రైనర్లు బీఎల్‌వోలకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్‌లో బూత్ లెవెల్ అధికారులకు ఓటరు జాబితా తయారీ, ఓటు హక్కుపై అవగాహన, శిక్షణ ఇచ్చారు. ఎలాంటి తప్పులు ఉన్నా వాటిని ఫారం-8 ద్వారా సరిచేయాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఎవరైనా చనిపోయిన వారు ఉంటే గుర్తించి ఫారం-7 లో నమోదు చేయాలని వివరించారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఫారం-6 ద్వారా నూతనంగా ఓటు హక్కు కల్పించాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి పారదర్శకంగా ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. కాటారంలో ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, ఆర్ఐ వెంకన్న, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది, మహదేవపూర్‌లో తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం పుస్తకం ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23 : ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తుందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 తెలియజేస్తుందని కలెక్టర్ కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పుస్తకంలో అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకం చాలా ఉపయోగ పడుతుందన్నారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి సామ్యూల్, గణాంక అధికారి బీ జవహర్ లాల్, ఉప గణాంక అధికారులు కే అలివేలు, కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

మాట్లాడుతున్న వెంకట్రాములు

ములుగురూరల్, ఆగస్టు 23 : కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోస్టు ఆఫీస్ సెంటర్‌లో ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు పర్చాలని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ బీసీ పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు ఎండీ అమ్జద్‌పాషా, బండి నర్సయ్య, నరేందర్, మహేందర్, సారయ్య, రాజయ్య, శరబంధం, సీపీఐ నాయకుడు ఇంజం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

చిట్యాల (మొగుళ్లపల్లి), ఆగస్టు 23 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రంగాపురం గ్రామంలో దాతల సహకారంతో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 50 సీసీ కెమెరాలను ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యమత్తంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఎస్పీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీంతో నేరాలను అదుపు చేయడంతో పాటు దొంగతనాల నివారణకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేశ్, వ్యాపారవేత్త బలుగూరి సంతోష్‌రావు, ఎస్సైలు అశోక్, శ్రావణ్ కుమార్, ప్రసాద్, సందీప్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్య మిత్రులు

టేకుమట్ల, ఆగస్టు 23 : తమతో చదువుకున్న మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. టేకుమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అతనితో చదువుకున్న 2006-07 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం మృతుడి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించారు. తిరుపతి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

బీసీ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించాలి

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు నరేందర్

భూపాలపల్లి రూరల్ : వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎల్‌పీఏ నాయకులు

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, ఆగస్టు 23 : బీసీ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సాయిని నరేందర్ అన్నారు. శుక్రవారం బార్ అసోసియేషన్‌లో భూపాలపల్లి బార్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ అధ్యక్షతన, ములుగు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మప్రగాని వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో బీసీ సదస్సు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బీసీల సమస్యలపై ఈ నెల 25న హైదరాబాద్ మాసబ్ ట్యాంక్, జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియంలో జరిగే ఓబీసీల న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేశంలో జనగణన చేయకుండా బీసీ వాటాకు ఆధిపత్య వర్గాలతో నిండిన రాజకీయ పార్టీలు అడ్డు పడుతున్నాయన్నారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి బీసీలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరచిన బీసీ కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న జరిగే సదస్సుకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా, గౌరవ అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భూపాలపల్లిలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూనూరు సురేశ్‌కుమార్, కోశాధికారి సంగెం రవీందర్, ఈసీ మెంబర్లు నీలం ప్రశాంత్, వేషాల అనిల్, న్యాయవాదులు రజనీకాంత్, కందుల సుధారాణి, రావుల రమేశ్, పులి వసుందర్, బీ స్వామి, రాజ్‌కుమార్, సతీశ్, రమేశ్, ములుగులో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, న్యాయవాదులు భిక్షపతి, కావ్య, అర్చన, స్వామిదాస్, మసూద్, నర్సి రెడ్డి, రవిప్రసాద్, రాంసింగ్ పాల్గొన్నారు.

ములుగు రూరల్ : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

27న కోటగుళ్లు, రామప్పకు గవర్నర్

గణపురం, ఆగస్టు 23 : ఈనెల 27న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ గణపురం, రామప్ప దేవాలయాలను సందర్శించనున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా మూడు రోజులపాటు చారిత్రక కట్టడాలను ఆయన సందర్శించనున్నారు. 27న మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు రామప్ప, కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. దీనిని పురస్కరించుకొని అధికారులు ఆయా ఆలయాల వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ ఫేస్-2 విడుదల చేయాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు (దోస్తు) స్పెషల్ ఫేస్-2 ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ భూపాలపల్లి డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ఎదురు చూస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని గత ఏడాది లాగానే ఈసారి కూడా స్పెషల్ ఫేస్